ముస్లిం మహిళలకు సరుకులు అందజేస్తున్న వినయ్‌భాస్కర్

బీఆర్ఎస్ హయాంలోనే మైనార్టీలకు పెద్దపీట

పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్

హనుమకొండ చౌరస్తా, మార్చి 4 : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో మైనార్టీల కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని, మైనార్టీలకు పెద్దపీట వేశారని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా సిటిజన్ ఫంక్షన్‌హాల్‌లో ముస్లిం మహిళలకు మంగళవారం నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా వినయ్‌భాస్కర్ మాట్లాడూతూ తెలంగాణ మతసామరస్యానికి, పరమత సహనానికి నెలవన్నారు. అల్లా బోధించిన ప్రేమ, శాంతి మార్గాల్లో పయనించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్ నల్లా సుధాకర్‌రెడ్డి స్వరూపారాణి పాల్గొన్నారు.

పోలీసు కమిషనరేట్‌కు ఐదు కొత్త జాగిలాలు

నూతన జాగిలాలతో సీపీ అంబర్ కిశోర్ ఝా

సుబేదారి, మార్చి 4 : మొయినాబాద్ పోలీసు జాగిలాల శిక్షణ కేంద్రం నుంచి ఐదు కొత్త జాగిలాలను వరంగల్ పోలీసు కమిషనరేట్‌కు తీసుకువచ్చారు. వీటిని మంగళవారం హనుమకొండలోని సీపీ కార్యాలయంలో సీపీ అంబర్ కిశోర్‌ఝా పరిశీలించారు. ఐదు జాగిలాల్లో మూడు బెల్జియం మాలినోస్, రెండు గొల్డెన్ రీట్రీవర్ జాతులకు చెందినవి ఉన్నాయి. వీటికి రానా, జానీ, డయానా, మాక్స్, కైరోగా సీపీ నామకరణం చేశారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ సురేశ్‌కుమార్, ఆర్ఐ శ్రీనివాస్, డాగ్ స్క్వాడ్స్ ఇన్‌చార్జి హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్, డాగ్స్ హ్యాండర్లు పాల్గొన్నారు.

టెక్నోస్టాల్‌ను సందర్శించిన మేయర్



కేంద్ర మంత్రితో టెక్నోస్టాల్‌ను సందర్శిస్తున్న మేయర్ గుండు సుధారాణి

వరంగల్,మార్చి 4 : కేంద్ర హౌజింగ్ ఎఫైర్స్, పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రాజస్థాన్‌లోని జైపూర్‌లో నిర్వహిస్తున్న 12వ రీజినల్ ట్రిపుల్ ఆర్, ఎకానమీ ఫోరం ఇన్ ఏషియా, ఫసిఫిక్ జాతీయ సదస్సులో భాగంగా మంగళవారం అక్కడ ఏర్పాటు చేసిన టెక్నో స్టాల్‌ను కేంద్ర మంత్రి భూపేశ్ యాదవ్‌తో కలిసి నగర మేయర్ గుండు సుధారాణి సందర్శించారు. వాతావరణలో మార్పులు , నిర్వహణ ప్రాముఖ్యతలను అడిగి తెలుసుకున్నారు.

PUPLIC NOTICE

IN THE COURT OF THE HONOURABLE PRINCIPLE FAMILY COURT JUDGE, INTEGRATED COURTS, KALPATARU, AT HYDRABAD
O.P.No. 405 OF 2023

Between:
Soumya Gowlikar ...Petitioner
And
Ravula Bhanu Prasad ...Respondent
To
Ravula Bhanu Prasad, S/o. Ravula Sadanandam, Aged 36 years, Occ: Part time, R/o. H.No. 1-4-63/1, Vishnupuri Colony, Kazipet, Warangal-506 003.

Take notice that the petitioner herein has filed the above **O.P.No. 405 of 2023** to declare the marriage performed between the parties dated **01-03-2015** as dissolved by way of foreign decree dated **25-10-2022** with a consequential relief declaring the petitioner as divorcee and the same is posted on dated **24-03-2025** for your appearance and counter if any. Hence, you are hereby required to appear before the Honourable Principle Family Court Judge by **10.30 a.m.** on dated **24-3-2025** in person failing which the matter may be decided in your absence.

BY THE ORDER OF HONOURABLE PRINCIPLE FAMILY COURT, INTERGRATED COURT, KALPATARU AT HYDERABAD
Sd/- M/S. NISHAAT RAZA, Advocate & Associates

టేకు చెట్ల నరికివేత యత్నంపై విచారణ

'నమస్తే' ఎఫెక్ట్

సుబేదారి,మార్చి 4: ఎల్కతుర్తి రేంజ్ పరిధిలోని ములుకనూరులో రైతు పట్టా భూమిలో టేకు చెట్లను అక్రమంగా నరికివేయడానికి యత్నించిన ఇద్దరు వ్యక్తులు, అనుమతి పత్రాలు ఇచ్చిన ఫారెస్ట్ ఆఫీసర్, రెవెన్యూ అధికారులపై జిల్లా అటవీశాఖ ఫ్లయింగ్ స్క్వాడ్ విభాగం అధికారులు విచారణ చేపట్టారు. ఈ వ్యవహారాన్ని 'నమస్తే తెలంగాణ' గత నెల 24న వెలుగులోకి తీసుకొచ్చింది. దీంతో జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు స్పందించి, సోమవారం ఫిల్డ్ విజిట్‌కు వెళ్లి బాధిత రైతుతో మాట్లాడారు. చెట్లకు వేసిన నంబర్లను పరిశీలించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★లేడీ టెలికాలర్స్, బ్యాగ్‌రౌండ్ పెయింటర్స్, కార్టూన్స్ వేసే ఆర్టిస్టులు వెంటనే కావలెను. సంప్రదించండి: 8074288199, హైదరాబాద్.
NT-329857

PLOT FOR SALE

★ఇంటి స్థలం యాదగిరిగుట్టకి 1 కి.మీ., వరంగల్ హైవేకి 3 కి.మీ., రిజిస్ట్రేషన్ ఆఫీస్‌కి అతి దగ్గరలో రెసిడెన్షియల్ ప్లాట్లు అమ్మబడును. B.T. Road Face... ఈరోజే ఇల్లు/కాటేజ్/గెస్ట్‌హౌస్ కట్టుకోవచ్చు. LRS కలదు. Cont: 6300765739.
NT-329217

పాస్‌పోర్ట్ పోయినది

బూరగడ్డజ్యోతి W/o ఉపేందర్, R/o ఇ.నెం. 1-7-1550, శ్రీనివాస నగర్ కాలనీ, బాలసముద్రం, హన్మకొండ. నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్‌నెం. F9564073 గలది, నేను తేది. 24-11-2024, ఉ॥ గం. 11.30 లకు హన్మకొండ నుండి హైదరాబాద్‌కు వెళ్లేక్రమంలో పోయినది. ఎంత వెతికనను దొరకలేదు. ఎవరికైనా దొరికినచో ఈ క్రింది నెంబరుకు సంప్ర;
Call: 9704751228

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

మహిళలు ఆర్యోగంపై శ్రద్ధ తీసుకోవాలి

కలెక్టర్ పీ ప్రావీణ్య

క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ, మార్చి 4 : మహిళలు ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ పీ ప్రావీణ్య సూచించారు. మహిళా దినోత్సవం సందర్భంగా మంగళవారం కలెక్టరేట్‌లో టీజీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడాపోటీలను కలెక్టర్ ప్రావీణ్య ప్రారంభించారు. కార్యక్రమంలో టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్నమనేని జగన్‌మోహన్‌రావు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు రాంరెడ్డి, కార్యదర్శి ఫణి కుమార్, సహఅధ్యక్షురాలు అనురాధ, నీరజ, హనుమకొండ కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, రాజేశ్ కుమార్, మాధవి, శ్రీలక్ష్మి, శ్రీప్రియ, చేతన, హేమలత, కిరణ్మయి, హేమలత, తన్మయి, అరుణ, పవిత్ర, జయంతి పాల్గొన్నారు. అలాగే, టీఎన్జీవో హనుమకొండ యూనియన్ నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్‌ను కలెక్టర్ ప్రావీణ్య ఆవిష్కరించారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షుడు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేశ్, గౌరవ అధ్యక్షుడు శ్యాంసుందర్, కేంద్ర సంఘం నేతలు రాము నాయక్, మొయిజ్, లక్ష్మీప్రసాద్, హనుమకొండ సిటీ యూనిట్ అధ్యక్షుడు ప్రణయ్, కార్యదర్శి పృథ్వీ, పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షుడు అశోక్, కార్యదర్శి నరేశ్, జిల్లా నేతలు రాజమౌళి, సురేశ్, రాజేశ్ ఖన్నా, రాజ్యలక్ష్మి, సింధూరాణి, పావని, శ్రీలత, గోపి కిశోర్, రమేశ్, రాజీవ్, అనూప్, అశ్విని, శ్రీనివాస్, సుధాకర్, రజిత, నిఖిల్, రఫీ, వెంకన్న పాల్గొన్నారు.

మిషన్ వాత్సల్యకు ఎంపిక చేయాలి

మిషన్ వాత్సల్య పథకానికి అర్హులను ఎంపిక చేసి జాబితాను సిద్ధం చేయాలని కలెక్టర్ పీ ప్రావీణ్య ఆదేశించారు. కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో పథకంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఎంపిక విధివిధానాలపై అధికారులతో చర్చించారు. ఈ పథకానికి తల్లి తండ్రులు లేని బాలబాలికలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. సమావేశంలో డీడబ్ల్యూవో జయంతి, బాల రక్షా భవన్ జిల్లా కోఆర్డినేటర్ సిహెచ్ అవంతి, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఇన్‌చార్జి ఆఫీసర్ ఎస్ ప్రవీణ్ కుమార్, సీడబ్ల్యూసీ మెంబర్ డాక్టర్ పరికి సుధాకర్, ఎఫ్ఎంఎంఎస్ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎర్ర శ్రీకాంత్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం మౌనిక, శిశు గృహ ఇన్‌చార్జి మేనేజర్ ఏ మాధవి, సోషల్ వర్కర్లు ఎం శ్రీనివాసులు, జీ సునీత, ఎస్ చైతన్య, విజయ్ కుమార్ పాల్గొన్నారు. అలాగే, జిల్లాలోని దివ్యాంగుల ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డు(యూనిక్ డిసబిలిటీ ఐడెంటిఫికేషన్ కార్డ్-యూడీఐడీ) మార్గదర్శకాలు, ఇతర అంశాలపై డీఆర్‌డీఏ, వివిధ శాఖలతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. యూడీఐడీ కార్డు కోసం నమోదు చేసుకున్నవారి వివరాలను డీఆర్‌డీవో మేన శ్రీనును అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ అప్పయ్య, ఎంజీఎం ఇన్‌చార్జి సూపరింటెండెంట్ శ్రీనివాస్, డీఆర్డీఏ ఏపీవో పెన్షన్ శ్రీనివాస స్వామి, ఈడీఎం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ జడ్జి నారాయణకు సన్మానం

నారాయణను సన్మానిస్తున్న న్యాయవాదులు

వరంగల్ లీగల్, మార్చి 4: తెలంగాణ న్యాయమూర్తుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, జిల్లా రిటైర్డ్ జడ్జి నిమ్మ నారాయణ సేవలు తెలంగాణ ఉద్యమ సమయంలో అద్వితీయమైనవని వరంగల్, హనుమకొండ జిల్లాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు జీవన్ గౌడ్, మాతంగి రమేశ్‌బాబు ప్రశంసించారు. మంగళవారం బార్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో అదాలత్‌లో నిర్వహించిన సమావేశంలో నారాయణను ఘనంగా సత్కరించారు. కాగా, తన ఎదుగుదలకు వరంగల్ న్యాయవాదుల న్యాయ విజ్ఞానమే కారణమని నారాయణ అన్నారు. వరంగల్ అదాలత్ కేవలం న్యాయస్థానమే కాదని, ఇదో న్యాయ విజ్ఞాన విశ్వవిద్యాలయం అని అన్నారు.కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు ముద్దసాని సహోదర్‌రెడ్డి, పాములపర్తి సదాశివరావు, కాకిరాల నరసింహారావు, అంబరీశ్వరావు, గుడిమల్ల రవికుమార్, పులి సత్యనారాయణ, అల్లం నాగరాజు, పలుస సుధీర్, షేక్ అబ్దుల్ నబీ, గునిగంటి శ్రీనివాస్, నర్సింగ్, లాడే రమేశ్, కొకొండ రమేశ్, వేముల రమేశ్, రాచకొండ ప్రవీణ్ కుమార్, జన్ను పద్మ పాల్గొన్నారు.

కేయూ డిగ్రీ సెమిస్టర్ల ఫలితాలు విడుదల



ఫలితాలను విడుదల చేస్తున్న వీసీ, రిజిస్ట్రార్

హనుమకొండ చౌరస్తా, మార్చి 4 : కాకతీయ యూనివర్సిటీ పరిధిలో నవంబర్-డిసెంబర్‌లో నిర్వహించిన డిగ్రీ మొదటి, మూడో, ఐదో సెమిస్టర్ ఫలితాలను విడుదల చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య కట్ల రాజేందర్ తెలిపారు. మంగళవారం కేయూ వీసీ ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ రామచంద్రంతో కలిసి ఫలితాలు విడుదల చేశారు. మొదటి సెమిస్టర్‌లో 21 శాతం, మూడో సెమిస్టర్‌లో 28 శాతం, ఐదో సెమిస్టర్‌లో 40 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. అదనపు పరీక్షల నియంత్రణాధికారులు ఎం తిరుమలదేవి, వెంకటయ్య, పాలక మండలి సభ్యులు బీ సురేశ్‌లాల్, చిర్రా రాజు, ఎస్ జ్యోతి, సహాయ రిజిస్ట్రార్ రామావెంకటేశ్వర్లు, క్యాంపు ఆఫీసర్ సమ్మయ్య పాల్గొన్నారు. బుధవారం నుంచి 15 రోజులపాటు రీవాల్యూవేషన్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని రాజేందర్ సూచించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

హసన్‌పర్తి, మార్చి 4 : రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందాడు. సీఐ చేరాలు కథనం ప్రకారం.. కాజీపేట మండలం టేకులగూడేనికి చెందిన తడుగుల రవి(41) వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు. మంగళవారం ఉదయం వ్యవసాయ ఎరువుల కోసం సుబ్బయ్యపల్లికి బైకుపై వెళ్లాడు. తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో నిరూప్ నగర్ తండా సమీపంలోని పెట్రోల్ పంపు వద్ద అదుపు తప్పి డివైడర్‌ను బలంగా ఢీకొట్టాడు. దీంతో తీవ్రగాయాలపై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

అంబర్, గుట్కాల పట్టివేత

దామెర, మార్చి 4 : ఊరుగొండలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు మంగళవారం రూ.1.60లక్షల విలువ చేసే గుట్కాలు, అంబర్ ప్యాకెట్స్, ఆర్ఆర్‌లను పట్టుకున్నారు. టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ కథనం ప్రకారం.. ఊరుగొండకు చెందిన గంప శ్రీకాంత్ వ్యాపారం చేస్తూ గుట్కాలను అమ్ముతున్నాడు. పక్కా సమాచారం మేరకు శ్రీకాంత్ షాపుపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి గుట్కాలు, అంబర్‌ప్యాకెట్లు, ఆర్ఆర్‌లను పట్టుకున్నారు. అలాగే, గుట్కాలను సరఫరా చేసే వరంగల్ పిన్నవారి వీధికి చెందిన మహేందర్‌కుమార్ రాజ్‌పుత్ పరారీలో ఉన్నాడని, కేసును దామెర పోలీసులకు అప్పగించామని ఏసీపీ తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ కే శ్రీధర్ పాల్గొన్నారు.

శాయంపేటలో అందని తాగునీరు

శాయంపేట, మార్చి 4 : శాయంపేటలో కొన్ని ప్రాంతాలకు తాగునీరు అందడం లేదు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంలోని బీసీకాలనీలో వారం రోజులుగా భగీరథ నల్లాలు రావడం లేదని స్థానికులు మంగళవారం తెలిపారు. ఎవరినీ అడిగినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశా రు. దీంతో దూరంగా వెళ్లి మినరల్ వాటర్ లేదా బోరు నీళ్లు తెచ్చుకోవాల్సి వస్తోందన్నారు. దీనిపై భగీరథ ఏఈని వివరణ కోరగా హెడ్‌వర్క్స్ వద్ద సమస్య వల్ల తక్కువగా నీళ్లు వస్తున్నట్లు చెప్పారు. శాయంపేటలో భగీరథ నీళ్లు ఇచ్చేందుకు రెండు చోట్ల గేట్ వాల్స్ పెట్టిస్తున్నట్లు తెలిపారు. ఇంతకు ముందు డైరెక్టుగా వచ్చేవని, హెడ్‌వర్క్స్ వద్ద టెస్టింగ్ జరుగుతున్నందున నీళ్లు తక్కువగా వస్తున్నాయని, సమస్య త్వరలోనే తీరుతుందన్నారు.

సీఏ ఫలితాల్లో కమలాపూర్ విద్యార్థిని ప్రతిభ

సిరి సహస్ర

కమలాపూర్, మార్చి 4 : మండల కేంద్రానికి చెందిన చేరాల సిరి సహస్ర సీఏ ఫలితాల్లో ఆల్ ఇండియా 35వ ర్యాంకు సాధించింది. కమలాపూర్‌కు చెందిన చేరాల సరస్వతీ- రాజ్‌కుమార్ దంపతుల కూతురు సిరి సహస్ర ఈ ఏడాది జనవరిలో జరిగిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంటెంట్ ఆఫ్ ఇండియా పరీక్ష రాసింది. దీంతో ఆమె ఆల్ ఇండియాలో 35వ ర్యాంకు సాధించడంపై కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. సిరి సహస్ర చిన్నప్పటి నుంచే చదువులో చురుగ్గా ఉండేదని, ఇంటర్మీడియట్ కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం లో చదివి 988 మార్కులు సాధించినట్లు తల్లిదండ్రులు తెలిపారు. ఆమె ప్రతిభను గుర్తించి హైదరాబాద్‌లో సీఏ కోచింగ్ ఇప్పించినట్లు పేర్కొన్నారు. ఆల్ ఇండియా 35వ ర్యాంకు రావడంతో ఆమెకు స్నేహితులు, బంధువులు శుభాకాంక్షలు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హనుమకొండ, మార్చి 4 : హనుమకొండ టౌన్ పరిధిలో పలు ప్రాంతాల్లో బుధవారం విద్యుత్ సరఫరాలోఅంతరాయం ఉంటుందని టౌన్ ఆపరేషన్ డీఈ జీ సాంబారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అభివృద్ధి పనుల్లో భాగంగా బుధవారం కేయూ సబ్‌స్టేషన్ నయీంనగర్ 11 కేవీ ఫీడర్ పరిధిలోని లష్కర్ సింగారం ఏరియాలో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2 గంటల వరకు, యాదవనగర్ సబ్ స్టేషన్ గుండ్ల సింగారం 11 కేవీ ఫీడర్ పరిధిలోని ముచ్చర్ల క్రాస్ రోడ్డు, ఆర్‌కే ఏరియాల్లో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 4 గంటల వరకు, చౌరస్తా సబ్‌స్టేషన్ అడ్వకేట్స్ కాలనీ 11 కేవీ పరిధిలోని అడ్వకేట్స్‌కాలనీ, హంటర్‌రోడ్డు ఏరియాల్లో మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల ప్రజలు సహకరించాలని కోరారు.

పన్నుల వసూళ్ల పురోగతి ఆశాజనకంగా లేదు

గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

పన్నుల వసూళ్ల పురోగతిపై సమీక్షిస్తున్న కమిషనర్

వరంగల్, మార్చి 4 : నగరంలో పన్నుల వసూళ్ల పురోగతి ఆశాజనకంగా లేదని గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే అసంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం కార్పొరేషన్‌లో ఆమె టాక్సేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆర్ఐల వారీగా పన్నుల వసూళ్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరుకుంటున్న తరుణంలో ఆర్ఐలు కనీస లక్ష్యాలను చేరుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస లక్ష్యాలను చేరుకోవారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని డిప్యూటీ కమిషనర్లను ఆదేశించారు. అదనపు కమిషనర్ జోనా, డిప్యూటీ కమిషనర్లు రవీందర్, ప్రసన్నరాణి, రాజేశ్వర్, ఆర్వోలు యూసూఫోద్దీన్, షహజాదీ బేగం పాల్గొన్నారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంపై ఇంజినీర్లతో పాటు కన్సల్టెన్సీ ప్రతినిధులతో నిర్వహించిన సమీక్షలో ప్రస్తుతం యూజీడీ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, ఈఈలు శ్రీనివాస్, మహేందర్, సంతోష్‌బాబు, మాధవి, డీఈలు రాజ్‌కుమార్, కార్తీక్ రెడ్డి, ఏఈలు, కన్సల్టెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే, మెప్మా కమ్యూనిటీ అర్గనైజర్లతో ఇందిరా మహిళా శక్తి యూనిట్లపై సమీక్ష నిర్వహించారు. ప్రతి సీవో ఏడు గ్రూప్ యూనిట్లతో పాటు 20 వ్యక్తిగత యూనిట్లను ఏర్పాటు చేయించాలన్నారు. డిప్యూటీ కమిషనర్ రాజేశ్వర్, టీఎంసీ రమేశ్, సీవోలు రమేశ్, శ్రీలత, రజిత పాల్గొన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఇప్పటి వరకు జరిగిన దరఖాస్తుల పరిశీలనపై కమిషనర్ సంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశంలో ఏసీపీలు ఖలీల్, శ్రీనివాస్‌రెడ్డి, ఇర్షాద్ పాల్గొన్నారు.

'పైసల వసూలు చేస్తే పని ఖతమే'

హనుమకొండ చౌరస్తా, మార్చి 4 : పథకాల అమలులో లీడర్ అయినా క్యాడర్ అయినా పైసలు వసూలు చేస్తే పని ఖతమేనని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి హెచ్చరించారు. మంగళవారం హనుమకొండలోని పార్టీ కార్యాలయంలో పశ్చిమ నియోజకవర్గ ఇందిరమ్మ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో ఎక్కడైనా నిర్లక్ష్యం చేసినా, పైసలు వసూలు చేసినా సహించేది లేదన్నారు. భవిష్యత్‌లో కూడా ఇలానే ఉండాలని నాయకులు, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను హెచ్చరించారు. సమస్యాత్మక గొడవలు, భూపంచాయతీ సమస్యలపై నాయకులు ఆసక్తి చూపుతున్నారని, అది నా దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటానన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

హనుమకొండ చౌరస్తా, మార్చి 4 : ఇంటర్మీడియట్ పరీక్షల కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. బుధవారం నుంచి 25 వరకు పరీక్షలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో సీసీ కెమెరాలతో ప్రత్యేక నిఘా పెట్టారు. ఒక్క నిమిషం ఆలస్యం నిబంధనను ఇంటర్ బోర్డు అధికారులు ఎత్తివేశారు. పరీక్ష కేంద్రాలకు 9 గంటల తర్వాత 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చినా అనుమతించనున్నారు. హనుమకొండ జిల్లా వ్యాప్తంగా 39,980 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. రెగ్యులర్ ఫస్ట్ ఇయర్‌లో 18,397 మంది, సెకండియర్‌లో 19,480 మంది, వొకేషనల్ మొదటి సంవత్సరం విద్యార్థులు 1146, రెండో సంవత్సరం విద్యార్థులు 857 మంది పరీక్షలు రాయనున్నారు. వీరి కోసం 55 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. అలాగే, 55 మంది చీఫ్ సూపరింటెండెంట్స్, 55 మంది డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, 42 మంది అడిషనల్ చీఫ్ సూపరింటెండెంట్స్, ఏడుగురు ఫ్లయింగ్ స్క్వాడ్స్‌ను నియమించారు. నలుగురు సిట్టింగ్ స్క్వాడ్స్ పర్యవేక్షణ ఉంటుంది. 9 మంది కస్టోడియాన్ని ఏర్పాటు చేశారు. డిస్ట్రిక్ ఎగ్జామినేషన్ కమిటీ(డీఈసీ)ని ఇద్దరు సీనియర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాళ్లు, ఒక సీనియర్ లెక్చరర్‌తో ఏర్పాటు చేసినట్లు జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి జీ గోపాల్ తెలిపారు.

పరీక్ష కేంద్రాల వద్ద 163 చట్టం అమలు

సుబేదారి : ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం ప్రారంభమవుతున్న సందర్భంగా వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద 163 బీఎన్ఎస్ఎస్ చట్టం అమలు చేస్తున్నట్లు సీపీ అంబర్ కిశోర్‌ఝా ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష కేంద్రాలకు 500 మీటర్ల దూరం వరకు గుంపులుగా ఉండకూడని, ర్యాలీలు, సభలు, ధర్నాలు, సమావేశాలకు అనుమతి లేదని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లు మూసి వేయాలని, వీటిని ఎవరైనా ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

మడికొండ : మెట్టుగుట్టపై మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజు మంగళవారం శివపార్వతుల రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ చైర్మన్ పైడిపాల రఘుచందర్, ఈవో శేషుభారతి, ధర్మకర్తలు ప్రత్యేక పూజలు చేసి, రథోత్సవాన్ని ప్రారంభించారు.

పోస్టింగ్ అక్కడ.. డ్యూటీ ఇక్కడ!

బదిలీ అయినా జిల్లాను వదలని ఎఫ్ఆర్‌వో

సుబేదారి, మార్చి 4 : అటవీ శాఖలో పనిచేస్తున్న ఓ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ హనుమకొండ జిల్లాను వదిలిపెట్టడం లేదు. సాధారణ బదిలీల్లో బయటి జిల్లాకు బదిలీ అయినా పైరవీతో మళ్లీ ఇదే జిల్లాలో పనిచేస్తుండడం విమర్శలకు తావిస్తున్నది. నూతన జిల్లాల ఏర్పాటు తర్వాత హనుమకొండ జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేసిన రూరల్ రేంజ్ ఆఫీసర్‌గా నియామకమైన సదరు ఎఫ్ఆర్‌వో ఎనిమిదేళ్లు ఏకతాటిగా 2024 జూలై వరకు జిల్లాలో ఒకే రేంజ్‌లో చేశారు. గత ఏడాది జూలైలో సాధారణ బదిలీల్లో భాగంగా హనుమకొండ జిల్లా నుంచి భద్రాద్రి సర్కిల్ పరిధిలోని అటవీ ప్రాంతం జిల్లాకు బదిలీ అయ్యారు. అక్కడికి బదిలీ అయిన వెంటనే ఆరు నెలలు సెలవు పెట్టారు. పైరవీతో మళ్లీ హనుమకొండ జిల్లాకు ఇటీవల డిప్యుటేషన్‌పై వచ్చారు. ఇప్పుడు పనిచేసే ప్రాంతంలో కూడా రెగ్యులర్‌గా డ్యూటీకి రాకపోవడం, సిబ్బందిపై దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు తెలిసింది. మూడేళ్ల క్రితం ఇక్కడ పనిచేస్తున్న క్రమంలో సదరు ఎఫ్ఆర్‌వోపై అవినీతి ఆరోపణలు వచ్చాయి. సిబ్బంది అతడిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టి షోకాజ్ నోటీస్ కూడా ఇచ్చినట్లు తెలిసింది. అప్పట్లో ఉన్నత అధికారులకు ముడుపులు ఇచ్చి ఉద్యోగం నుంచి సస్పెండ్ కాకుం డా పలుకుబడిని ఉపయోగించినట్లు సమాచారం. సదరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఉద్యోగంలోకి వచ్